ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కరీంనగర్ fb.com/vaartha

Published from Karimnagar, Warangal, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

8-10-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 251 పేజీలు: 8+16 వెల: 6.50

**అమెరికా ఎన్నికల్లో అంతరిక్షం నుంచే సునీత ఓటు!** 5లో

**యేడాదిలో ఇజ్రాయెల్‌పైకి 26 వేల రాకెట్ దాడులు**

## ఆటపాటల బతుకమ్మ

### పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, సీతక్క


మెదక్‌లో సోమవారం బతుకమ్మ వేడుకల్లో మంత్రులు కొండ సురేఖ, సీతక్క

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 7 ప్రభాతవార్త:** బతుకమ్మ పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కలు అన్నారు. సోమవారం మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్‌రావు సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మెదక్‌జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో మంత్రులు కొండా >>2

## మెడిసిన్‌లో ఇద్దరికి నోబెల్

### అత్యున్నత పురస్కారానికి ఎంపికైన అమెరికన్ శాస్త్రజ్ఞులు

**స్టాక్‌హోమ్, అక్టోబరు 7:** వైద్యశాస్త్రంలో విశేష పరిశోధనలు చేసినందుకుగాను శాస్త్రవేత్తలు విక్టర్ ఆంబ్రోస్,గారీ కువ్‌కున్‌లకు నోబెల్ పురస్కారం లభించింది. స్వీడన్‌లోని కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ యూనివర్సిటీ, నోబెల్ అసెంబ్లీలు ఈఅవార్డుకు వీరిద్దరిని ఎంపిక చేసాయి. ఇరువురికి 11 మిలి >>2


విక్టర్ ఆంబ్రోస్


గారీ కువ్‌కున్

## వరద సాయం

# 11,713 కోట్లివ్వండి

### రాష్ట్ర పునర్విభజన సమస్యలు పరిష్కరించండి

### ఎల్‌డబ్ల్యూఇలో ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలను తిరిగి చేర్చండి

### తెలంగాణకు అదనంగా 29 ఐపిఎస్ పోస్టులు అవసరం

### కేంద్ర హోమ్‌మంత్రి అమిత్‌షాకు సిఎం రేవంత్ రెడ్డి వినతి


సోమవారం న్యూఢిల్లీలో హోమ్ మంత్రి అమిత్‌షాతో భేటీ అయిన సిఎం రేవంత్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు7:** తెలంగాణలో భారీ వర్షాలతో దెబ్బ తిన్న మౌలిక వసతుల పునరుద్దరణ,మరమ్మతు పనులకు రూ.11,713.49కోట్లు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం భేటీ అయ్యారు. తెలంగాణలో ఆగస్టు 31 నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు కురిసిన భారీ వర్షాలు రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపాయని సిఎం తెలిపారు. 37 మంది ప్రాణాలు కోల్పోయారని, లక్షకు పైగా పశువులు,ఇతర మూగ జీవాలు మృతి చెందాయని, 4.15 లక్షల ఎకరాల్లో పంటతోపాటు రోడ్లు, కల్వర్టులు, కాజ్‌వేలు, చెరువులు, కుంటలు,కాలువలు దెబ్బతిన్నాయని కేంద్ర మంత్రి అమిత్‌షా దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. మౌలిక వసతుల పునరుద్దరణ,మరమ్మతు పనులను తాము వెంటనే చేపట్టామని వివరించారు. ఆయా పనులకు రూ.5,438 కోట్లు విడుదల చేయాలని సెప్టెంబరు 2వ తేదీన తాను లేఖ రాసిన ఏవిషయాన్ని కేంద్ర మంత్రి అమిత్‌షాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో పంట, ఇతర నష్టాలపై కేంద్ర బృందంపర్యటించి మౌలికవసతుల పునరు >>2

### వామపక్ష తీవ్రవాద నిర్మూలనే కేంద్రం లక్ష్యం

**సిఎంలతో సమీక్షలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా** 2లో


సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయిన మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు. రూపే డిజిటల్ పేమెంట్‌ను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న ప్రధాని

## మాల్దీవుల అభివృద్ధిలో భారత్ పాత్ర కీలకం

### ఇరుదేశాధినేతల ద్వైపాక్షిక భేటీలో ప్రధాని మోడీ

### రూపే కార్డు సేవలను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని

### భారీ సాయం అందించడానికి ఒప్పందం

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** ద్వీపకల్పదేశానికి కష్టమొస్తే ఆదుకునే విషయంలో ముందుండే తొలిదేశం భారత్ అని ప్రధానిమోడీ అన్నారు. అందుకు అనుగుణంగానే కొవిడ్ వ్యాక్సిన్ల సరఫరా,మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సాయం చేయడం గురించి ప్రస్తావించారు. మాల్దీవుల్లో రూపే కార్డుతో పేమెంట్ సేవలు ప్రారంభించి తొలి లావాదేవీని మోడీ ముయిజ్జు విడియోకాన్ఫరెన్స్ ద్వారా చూసారు. ముందుగా ముయిజ్జు మాల్దీవుల >>2

## స్పెషల్ టీచర్ల నియామకానికి బ్రేక్!

### కోర్టుకేసు నేపథ్యంలో కొన్ని జిల్లాల్లో ఆగిన మెరిట్ అభ్యర్థుల వెరిఫికేషన్

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకం కోసం నిర్వహించిన డీఎస్సీ-2024లోని స్పెషల్ టీచర్ల నియామకం కొన్ని జిల్లాల్లో నిలిచి పోయింది. కోర్టులో కేసు ఉన్న నేపథ్యంలో కొన్ని జిల్లాల్లో 1:3 మెరిట్ అభ్యర్థులకి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించగా.. మరికొన్ని జిల్లాల్లో 1:3 మెరిట్ అభ్యర్థులకి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిలిపివేశారు. అయితే వెరిఫికేషన్ నిలిచిపోవడానికి కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండటమే కారణంగా తెలుస్తోంది. కొంత మంది ప్రత్యేక విద్య అభ్యర్థులు ప్రత్యేక విద్యకి టెట్ అవసరం లేదని.. ఒకవేళ టెట్ నిర్వహించాల్సి వస్తే ప్రత్యేక టెట్ నిర్వహించాలని కోరుతూ ఏప్రిల్‌లో హైకోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. కోర్టును ఆశ్రయించిన వారికి డిఎస్సీ అప్లై చేసుకోవడానికి >>2

## నగర శ్రేయస్సుకే మూసీ ప్రక్షాళన

### వ్యక్తిగత అజెండాలు ఎవరికీ లేవు

### హైదరాబాద్‌లో 20 పార్కులు కబ్జా

### మూసీ బాధితులను పూర్తిగా ఆదుకుంటాం

### పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌తో వివరణ ఇచ్చిన డి.సిఎం భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు7:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై ఆపోహలు సృష్టిస్తున్నారని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అసహనం వ్యక్తంచేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తూ... ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనే తప్ప... తమకు ఎలాంటి వ్యక్తిగత అజెండా లేదన్నారు. సోమవారం సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో భట్టి మాట్లాడారు. 2014 నుంచి 2023 మధ్య కాలంలో హైదరాబాద్ చుట్టు పక్క ప్రాంతాల్లో ఆక్రమణకుగురైన చెరువుల వివరాలను పవర్ పాయింట్ ప్రెజెంటేసన్ ద్వారా >>2



సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న డి.సిఎం భట్టి

## తీగల త్వరలో టిడిపిలోకి

### ఎపి సిఎం చంద్రబాబుతో భేటీ

### బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ కూడా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు7:** త్వరంలో టిడిపిలో చేరతానని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తెలిపారు. పార్టీకి మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తామని చెప్పారు. హైదరాబాద్‌లో టిడిపి అధినేత,ఎపి సిఎం చంద్రబాబు నాయుడును ఆయన నివాసంలో తీగల కలిశారు. అనంతరం మీడియాతోమాట్లాడుతూ చంద్రబాబు, టిడిపి వల్లే హైదరాబాద్ అభివృద్ధి జరిగిందన్నారు. తెలంగాణలో టిడిపి అభిమానులు చాలా మంది ఉన్నారని చెప్పారు. తెలంగాణలో టిడిపికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు చంద్రబాబు ప్రయత్నాల్లో ఉన్నారని,ఏపిలో మళ్లీ చంద్రబాబు సిఎం కావడం సంతోషకరమైన విషయమని >>2

## ఇక చెరువులకు పూర్తి భద్రత



### ఆక్రమణలను నిరోధించేందుకు ప్రత్యేక యాప్

### ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌ల నిర్ధారణ

### చెరువులకు పూర్వ వైభవం తెస్తాం: హైడ్రా కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్, అక్టోబరు 7,ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరంలో చెరువుల ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్లను నిర్ధారించేందుకు హైడ్రా సిద్దమౌతుంది. ఈమేరకు సోమవారం బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో కమిషనర్, లేక్‌ప్రొటెక్షన్ కమిటీ చైర్మన్ రంగనాథ్ సమావేశం నిర్వహించారు. చెరువులు, ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్లను గుర్తించేందుకు నీటిపారుదల, రెవెన్యూ, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ, స్టేట్ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్, సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆక్రమణలకు ఆస్కారం లేకుండా యాప్ తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఎక్కడ ఆక్రమణలు జరిగినా యాప్ ద్వారా సమాచారం క్షణాల్లో హైడ్రాకు చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈయాప్‌లోనే ప్రజలు ఫిర్యాదులు చేయవచ్చునని దీనిపై క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలన చేసి చర్యలు తీసుకుంటారన్నారు. చెరువుల పరిరక్షణపై ఇతరరాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలపై చర్చించిన రంగనాథ్ చెరువులకు పూర్వవైభవం తెచ్చేందుకు మొదటిదశలో సున్నంచెర్వు, అప్పాచెరువు, ఎర్రకుంట, కూకట్ >>2

## గల్ఫ్ మృతులకు ఎక్స్‌గ్రేషియా

### మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు7:** గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపులకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. గల్ఫ్ మృతుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వం రూ.5లక్షల ఆర్థిక సాయం చేయనుంది. బెహ్రెయిన్, కువైట్,ఇరాక్,ఒమన్,ఖతర్,సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాల్లో 2023 డిసెంబర్ 7 తర్వాత మరణించిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా వరిస్తుందని మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పేరుతో మార్గదర్శకాలు జారీ అయ్యాయి.

### జహీరాబాద్ - బీదర్ రోడ్డుపై ఘోర ప్రమాదం

**ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి** 3లో

### తిరుమలలో శ్రీవారి గరుడ సేవ నేడే

**గ్యాలరీల్లో 20 లక్షల మందికి భారీ ఏర్పాట్లు** 7లో

## ధరణి సమూలంగా ప్రక్షాళన

### 2024 ఆర్‌ఓఆర్ కొత్త చట్టాన్ని అమలు చేస్తాం

### దసరా కానుకగా నిరుపేదలకు డబుల్‌బెడ్ ఇళ్లు

### ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్‌కు 4వేల ఇందిరమ్మ ఇళ్లు

### రాష్ట్ర రెవెన్యూ, సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబరు 7 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మార్పు ప్రారంభమైంది. ఇందిరమ్మ రాజ్య స్థాపన లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రేవంత్ సర్కార్ ముందుకెళ్తోంది. కష్టాలు ఎన్నొచ్చిన ప్రజల పక్షాన నిలుస్తాం... అనునిత్యం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడుతాం. ఇందిరమ్మ రాజ్యంతోనే మార్పు సాధ్యమవుతోందని, నిరుద్యోగులకు, రైతులకు, బలహీన వర్గాలకు వ్యూహాత్మకంగా పథకాలు అమలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని కడ్తాల్, వెల్దండ, కల్వకుర్తి మున్సిపాలిటితో పాటు సిలార్‌పల్లి గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు, శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలను ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌లతో కలిసి రాష్ట్ర రెవెన్యూ, సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం అత్యాధునిక వసతులతో ఆర్డీఒ కార్యాలయాన్ని నిర్మించి ప్రారంభిస్తామన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీల్లో 5 పూర్తి చేశామని, మిగిలినవి చిత్తశుద్ధితో పూర్తిచేస్తామన్నారు. రైతు రుణమాఫీకి అవసర



మైన రూ.31వేలకోట్లతో పాటు అదనంగా 500కోట్లు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పేర్కొన్నారు.

ప్రతి కుటుంబానికి డిజిటల్ గుర్తింపు కార్డులను, ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా ఉపయోగ పడుతాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని, అర్హులైన వారికి విడతలవారిగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తా మన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగ లేకున్న రాష్ట్ర ప్రజలకు మేలు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనిచేస్తుందని, ప్రజలకు మేలు చేసేం దుకు అహర్నిశలు కృషి చేస్తామని, నిరుద్యోగ యువతకు 61వెయ్యి ఉద్యోగాలు ఇచ్చామని, భవిష్యత్తులో కూడా మరిన్ని ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.

